quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక తెలంగాణ

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 332 | బుధవారం 28 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## మళయాళ చిత్రపరిశ్రమలో
# కలకలం

**ప్రకటంపనలు సృష్టిస్తున్న హేమ కమిటీ రిపోర్టు**

**అమ్మ అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా**



తిరువనంతపురం,ఆగస్టు 27(ఆర్ఎన్ఎ): మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదికలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు మిగతా 2లో..



# వడ్డీతో సహా చెల్లిస్తాం

## నన్ను జైలుకు పంపి.. జగమొండిని చేశారు

### నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదు

### జైలు నుంచి విడుదలైన కవిత

**న్యూఢిల్లీ, ఆగస్టు 27 :** తన పిల్లలను వదిలి ఐదున్నర నెలలు జైల్లో ఉండడం అనేది చాలా ఇబ్బందికరమైన విషయం. ఇలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారికి తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తిహార్ జైలు నుంచి విడుదలైన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. సమయం వస్తది.. తప్పకుండా చెల్లిస్తాం. అదే విధంగా ఇలాంటి కష్టసమయంలో మాకు, మా కుటుంబానికి తోడుగా ఉన్నవారికి హృదయపూర్వకంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. అందరికీ కూడా ధన్యవాదాలు. నేను తెలంగాణ బిడ్డను.. కేసీఆర్ బిడ్డను. నేను తప్పు చేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని.. మంచిదాన్ని. నన్ను అనవసరంగా జైలుకు పంపి నన్ను జగమొండిని చేశారు. ప్రజాక్షేత్రంలో ఇంకా గట్టిగా పని చేస్తాం. కమిట్‌మెంట్‌తో పని చేస్తాం. అందరితో కూడా నిలబడి ఉంటాం. మేం ఎవరికీ భయపడం.. న్యాయపరంగా పోరాడుతూనే ఉంటాం. నన్ను అనవసరంగా జైలుకు పంపారు అని కవిత పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నేను రాజకీయాల్లో ఉన్నాను. ఎన్నోఎత్తుపల్లాలు చూశాను అని అన్నారు. పిడికిలి బిగించి జై తెలంగాణ నినాదాలు చేశారు జైలు నుంచి విడుదలైన అనంతరం తన భర్త అనిల్, అన్నయ్య కేటీఆర్, కుమారుడిని గుండెలకు హత్తుకుని కవిత భావోద్వేగానికి లోనయ్యారు.



## నేడు హైదరాబాద్‌కు
# ఎమ్మెల్సీ కవిత!

**హైదరాబాద్, ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడంతో ఆమె బుధవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఆమెకు బెయిల్ లభించింది. బెయిల్ కోసం రూ.10 లక్షల పూచీకత్తు సమర్పించాలని సూచించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. దీంతో దాదాపు 165 రోజుల తర్వాత కవిత జైలు నుంచి బయటకు రానున్నారు. మంగళవారం రాత్రి 7 గంటల తర్వాత కవిత తీహార్ జైలు నుంచి విడుదల అయ్యారు. మంగళవారం రాత్రి ఆమె ఢిల్లీలోనే బస చేశారు. బుధవారం మధ్యాహ్నం 2:45 గంటలకు ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. కవిత వెంట ఆమె భర్త అనిల్ కుమార్, కేటీఆర్, హరీష్ రావు రానున్నారు. కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. లిక్కర్ కేసులో దర్యాప్తు పూర్తయ్యిందని.. ఛార్జ్ షీట్ కూడా దాఖలైందని ఈ దశలో కవితను జ్యుడీషియల్ కస్టడీలో మిగతా 2లో..



## సెప్టెంబర్ 17నుంచి
# ప్రజాపాలన

**10 రోజులపాటు కొనసాగనున్న కార్యక్రమం**

**హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ**

**ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం**


**గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం**

**సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి**

**అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో..

# రాజ్యసభకు సింఘ్వీ ఏకగ్రీవ ఎన్నిక



**హైదరాబాద్, ఆగస్టు 27 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణకు ఆగస్టు 27తో గడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీ, ఇండిపెండెంట్ గా పద్మరాజన్ నామినేషన్ వేశారు. అయితే ఎమ్మెల్యేలు బలపర్చకపోవడంతో పద్మరాజన్ నామినేషన్ తిరస్కరించారు. దీంతో అభిషేక్ సింఘ్వీ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అభిషేక్ సింఘ్వీ 2001 నుంచి కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కే.కేశవరావు రిజైన్ తో రాజ్యసభ స్థానానికి బై ఎలక్షన్ జరుగుతోంది. సెప్టెంబర్ 3న ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ప్రతిపక్ష పార్టీలకు మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకపోవడంతో అభ్యర్థిని ప్రకటించలేదు.

## బండి వ్యాఖ్యలు
# కోర్టు ధిక్కరణ



**కవితకు బెయిల్‌పై కేంద్ర మంత్రి సంజయ్ విపరీత వ్యాఖ్యలు**

**మండిపడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయటంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సుప్రీంకోర్టుకు ఉద్దేశాలు ఆపాదించేలా కామెంట్స్ చేసిన బండి సంజయ్ తీరును తప్పుబట్టారు. ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలా విజయమంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ లాయర్ చేసిన కృషితో ఒకరికి బెయిల్ వస్తే బీఆర్ఎస్ సపోర్ట్ కారణంగా ఒకరు రాజ్యసభలో స్థానం పొందారంటూ వివాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ మిగతా 2లో..

## ఒవైసీ బ్రదర్స్‌కు
# బెదరొద్దు



**అక్రమాల కూల్చవేత కొనసాగించాలి**

**రేవంత్‌కు పూర్తి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే రాజాసింగ్**

**హైదరాబాద్, ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు తెలిపారు. చెరువులను కాపాడాలని సీఎం సంకల్పం తీసుకోవటం అభినందనీయమని కొని యాడారు. సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం పూర్తి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఓవైసీ బ్రదర్స్ బెదిరింపులకు భయపడొద్దని ఎమ్మెల్యే తెలిపారు. వేలమంది యువత మద్దతు ఉందని అక్బరుద్దీన్ బెదిరిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాదిరి భయపడకుండా రేవంత్ రెడ్డి ముందుకెళ్ళాలని మిగతా 2లో..

## హత్యాచార ఘటనలో
# అట్టుడికి కోల్‌కతా

**ఉద్రిక్తంగా మారిన 'నబన్నా అభియాన్' మార్చ్**

నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం

నేడు బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు



7

## అక్రమ నిర్మాణాల్లో
# ఎవరున్నా వదలం

**కూల్చివేతలు తప్పవన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీలపై చాలా ఫిర్యాదులు**



7

# కాళేశ్వరం అవినీతిపై కొనసాగుతున్న విచారణ

**డ్రాఫ్ట్ కింద పలు సమస్యల వల్లనే కుంగుబాటు**

**పొంతనలేని సమాధానాలపై కమిషన్ ఆగ్రహం**



7

## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు
# నిర్వహించుకోవాలి

మట్టి విగ్రహాలనే వినియోగించాలి

సన్నాహక సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు



7

# యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

పూర్ణకుంభంతో స్వాగతించిన ఆలయ అధికారులు

నారసింహుడికి ప్రత్యేక పూజలు

అనంతరం రామప్ప దేవాలయం సందర్శన



7

## పాతకారు తుక్కుగా ఇస్తే..
# కొత్తకారులో డిస్కౌంట్

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆఫర్**



7

quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక ఆంధ్రప్రదేశ్

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | అమరావతి | సంపుటి : 1 సంచిక : 332 | బుధవారం 28 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## మళయాళ చిత్రపరిశ్రమలో కలకలం



### ప్రకటంపనలు సృష్టిస్తున్న హేమ కమిటీ రిపోర్టు

### అమ్మ అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా

తిరువనంతపురం,ఆగస్టు 27(ఆర్ఎన్ఎ): మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదికలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు మిగతా 2లో..



## దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరియాలి

### అపచారాలకు చోటు ఉండకూడదు

### బలవంతపు మత మార్పిడులు నిరోధించాలి

### దేవాదాయశాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని దేవాలయాలకు మళ్లీ పునర్వైభవం రానుంది. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురైన ఆలయాలు ఇప్పుడు మళ్లీ పునరుజ్జీవం పోసుకోనున్నాయి. సీఎం చంద్రబాబు పాలనలో ఆలయాలకు మహర్దశ పట్టనుంది. అవును, తాజాగా దేవాదాయ శాఖపై చేపట్టిన సమీక్షలో సీఎం చంద్రబాబు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేవాలయల సంరక్షణ, అభివృద్ధిపై అవసరమైన చర్యలకు పూనుకున్నారు. మంగళవారం నాడు దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంబంధిత శాఖ మంత్రి, అధికారులు ఈ సమీక్షకు హాజరవగా.. సీఎం కీలక సూచనలు చేశారు. దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరియాలి.. అపచారాలకు చోటు ఉండకూడదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బలవంతపు మత మార్పిడులు, అన్యమనస్థులు రాకూడదన్నారు. భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రిలీజియస్ టూరిజం ప్రమోషన్ కోసం ఎండో, ఫారెస్ట్, టూరిజం మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. అలాగే.. దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పించాలన్నారు. ఈ సమీక్షలో మరో కీలక ప్రకటన కూడా చేశారు సీఎం చంద్రబాబు. ఆలయాల్లో అర్చకుల వేతనం పెంచుతూ నిర్ణయించారు. రూ. 10 వేలు వేతనం వచ్చే అర్చకులకు ఇక నుంచి రూ. 15 వేలు వేతనం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే.. దూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేలను రూ. 10 వేలకు పెంచారు. నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు మిగతా 2లో..

## టీడీపీలో చేరిన నూర్జహాన్ దంపతులు

### కండువా కప్పి ఆహ్వానించిన లోకేశ్



**అమరావతి, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్):** ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్ మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మేయర్‌తో పాటు ఆమె భర్త టీడీపీ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక పరిస్థితుల్లో టీడీపీని వీడి వైసీపీలో చేరామని, అయితే అక్కడికి వెళ్లాక ఏలూరు నగరాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేకపోయామని పేర్కొన్నారు. మరో 40 మంది ఏలూరు కార్పొరేటర్లు టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ మొన్నటి ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలైన వైసీపీ గుణపాఠం నేర్చుకోవడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు కాక ముందే ప్రభుత్వంపై వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తామని వెల్లడించారు.

## అన్న క్యాంటీన్లపె వైసీపీ దుష్ప్రచారం

### సోషల్ మీడియా ప్రచారంపై మండిపడ్డ మంత్రి లోకేశ్

## కర్నూలులోనూ హైడ్రా తరహా చర్యలు చేపట్టాలి

### భూ కబ్జాదారుల భరతం పట్టాల్సిందే

### దేవాలయ భూములను కూడా వదలని రియల్టర్లు

### చంద్రబాబు రంగంలోకి దిగి చర్యలు తీసుకోవాలి

### ప్రజలు రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వెల్లడి



**కర్నూలు, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ తరహాలో కర్నూలులో కూడా హైడ్రా అవసరమని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆక్రమణలు తొలగించాలంటే కఠినంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అమెరికాలో ఉన్న వారు కూడా కర్నూలు శివారులోని విలువైన భూములను కబ్జా చేశారన్నారు. కర్నూలు డెవలప్మెంట్ అథారిటీలో భారీ అక్రమాలు జరిగాయని తెలిపారు. కబ్జాకు గురైన భూముల్లో ఇళ్లు కట్టుకున్న బాధితులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ ఫారెస్టు, ఇరిగేషన్ అధికారులతో మిగతా 2లో..

## జగన్ విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి

**అమరావతి, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్):** అక్రమాస్తుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సీబీఐ కోర్టులో ఊరట దక్కింది. విదేశాలకు వెళ్లేందుకు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం విచారించిన సీబీఐ కోర్టు గ్రీన్ సిగ్నల్ మిగతా 2లో..

## నేడు కేబినేట్ సమావేశం

### పలు కీలక అంశాలపై నిర్ణయం

**అమరావతి, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్):** ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశం బుధవారం జరుగనుంది. సచివాలయంలోని సీఎం చాంబర్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలుపనుంది . ఈసారి మంత్రి వర్గ సమావేశం మిగతా 2లో..

## పాతకారు తుక్కుగా ఇస్తే.. కొత్తకారులో డిస్కౌంట్

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆఫర్


7



## వడ్డీతో సహా చెల్లిస్తాం

### నన్ను జైలుకు పంపి.. జగమొండిని చేశారు

### నేను కేసీఆర్ బిడ్డను.. తప్పు చేసే ప్రసక్తే లేదు

### జైలు నుంచి విడుదలైన కవిత

**న్యూఢిల్లీ, ఆగస్టు 27 :** తన పిల్లలను వదిలి ఐదున్నర నెలలు జైల్లో ఉండడం అనేది చాలా ఇబ్బందికరమైన విషయం. ఇలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారికి తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తిహార్ జైలు నుంచి విడుదలైన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. సమయం వస్తది.. తప్పకుండా చెల్లిస్తాం. అదే విధంగా ఇలాంటి కష్టసమయంలో మాకు, మా కుటుంబానికి తోడుగా ఉన్నవారికి హృదయపూర్వకంగా పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. అందరికీ కూడా ధన్యవాదాలు. నేను తెలంగాణ బిడ్డను.. కేసీఆర్ బిడ్డను. నేను తప్పు చేసే ప్రసక్తే లేదు. నేను మొండిదాన్ని.. మంచిదాన్ని. నన్ను అనవసరంగా జైలుకు పంపి నన్ను జగమొండిని చేశారు. ప్రజాక్షేత్రంలో ఇంకా గట్టిగా పని చేస్తాం. కమిట్‌మెంట్‌తో పని చేస్తాం. అందరితో కూడా నిలబడి ఉంటాం. మేం ఎవరికీ భయపడం.. న్యాయపరంగా పోరాడుతూనే ఉంటాం. నన్ను అనవసరంగా జైలుకు పంపారు అని కవిత పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నేను రాజకీయాల్లో ఉన్నాను. ఎన్నోఎత్తుపల్లాలు చూశాను అని అన్నారు. పిడికిలి బిగించి జై తెలంగాణ నినాదాలు చేశారు జైలు నుంచి విడుదలైన అనంతరం తన భర్త అనిల్, అన్నయ్య కేటీఆర్, కుమారుడిని గుండెలకు హత్తుకుని కవిత భావోద్వేగానికి లోనయ్యారు.

## హత్యాచార ఘటనలో అట్టుడికి కోల్‌కతా

### ఉద్రిక్తంగా మారిన 'నబన్నా అభియాన్' మార్చ్

### నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం

### నేడు బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు


7

మొదటి పేజీ తరువాయి..

## సెప్టెంబర్ 17నుంచి
# ప్రజాపాలన



ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం నాడు స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్‌లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాధులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణానికి ఆర్కిటెక్ట్‌తో డిజైన్లు రూపొందించాలన్నారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్లు ఉండాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## నేడు హైదరాబాద్‌కు కవిత

సెక్షన్ 45 అనేది దుర్బల మహిళలకు మాత్రమే వర్తిస్తుందన్నట్లు హైకోర్టు జడ్జి వ్యవహరించారని పేర్కొంది. సెక్షన్ 45పై కోర్టులు సున్నితంగా వ్యవహరించాలని చెప్పింది. ఒక మహిళ విద్యాధికురాలు అయినంత మాత్రాన ఆమెకు బెయిల్ నిరాకరించడం సరికాదని తెలిపింది. ఈ మేరకు బెయిల్‌ను మంజూరు చేసింది.



ఉంచడం సరికాదని అభిప్రాయడింది. సెక్షన్ 45 ప్రకారం ఒక మహిళ బెయిల్ పొందేందుకు అర్హత ఉందని ధర్మాసనం తెలిపింది. గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టిపారేసింది.

## బండి వ్యాఖ్యలు కోర్టు ధిక్కరణ

కవిత బెయిల్ కోసం తొలుత వాదనలు వినిపించిన లాయర్‌కు కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సీటు వచ్చేలా కేసీఆర్ రాజకీయ చతురత ప్రదర్శించారంటూ ఆయన చేసిన ట్వీట్ చేశారు. వైన్ అండ్ డైన్ క్రైమ్ లో పార్టనర్స్ అయిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కంగ్రాట్యులేషన్స్ అంటూ స్థాయిని మరిచి సుప్రీంకోర్టు తీర్పును అపహాస్యం చేసేలా బండి సంజయ్ కామెంట్స్ చేశారు. దీనిపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్న బండి సుప్రీంకోర్టు తీర్పుపై అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదని తెలిపారు. గౌరవప్రదమైన స్థానంలో ఉండి ఇలా స్పందించడమేంటని నిలదీశారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కారంగా తీసుకుని బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఒవైసీ బ్రదర్స్‌కు
# బెదరొద్దు

సూచించారు. ఓవైసీ బ్రదర్స్‌ను బొక్కలో వేసిన సీఎంగా కిరణ్ కుమార్ రెడ్డికి పేరుందని గుర్తుచేశారు. ఉచిత విద్య పేరుతో ఓవైసీ సోదరులు కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. చెరువులో 12ఎకరాలు ఆక్రమించి ఫాతిమా కాలేజ్‌ను నిర్మించారన్నారు. అసదుద్దీన్ ఓవైసీ బంగ్లా కూడా ప్రభుత్వ స్థలంలోనే ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు గులాంగిరి చేసిందని విమర్శించారు. కలెక్టర్ సాయంతో గోషామహాల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయని రాజాసింగ్ పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తూ హైడ్రా ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడ లో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బు÷-లలెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బు÷-లలెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని' అక్బరుద్దీన్ సూచించారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వ్యాఖ్యలతో సల్కం చెరువు కబ్జా విషయం హాట్ టాపిక్ గా మారింది. ఎవరి నోట విన్నా ఇదే చర్చ నడుస్తోంది. రేవంత్ రెడ్డి సర్కార్.. ఓవైసీ బ్రదర్స్‌కు చెందిన విద్యాసంస్థలను కూల్చుతుందా? లేదా? అనేది సస్పెన్స్‌ను తలపిస్తోంది. ఓవైసీ బ్రదర్స్ నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చాలంటూ హైడ్రాకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు అందుతున్నాయి. చెరువును మట్టితో పూడ్చేసి భారీ భవనాల నిర్మాణం గావించారు . 2016 – 2021 లో కబ్జాకు గురైనట్టు నిర్ధారణ అయ్యింది.

## మళయాళ చిత్రపరిశ్రమలో
# కలకలం

ఎదుర్కొంటున్నారని ఆ నివేదిక పేర్కొంది. దీనిపై తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులున్న మొత్తం పాలక మండలి పదవుల నుంచి వైదొలిగింది. ఈ మేరకు 'అమ్మ' సంఘం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కమిటీలోని కొంతమంది సభ్యులపైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో నైతిక బాధ్యతగా వీరంతా రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూకుమ్మడి రాజీనామాలతో మలయాళ చిత్రమండలిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల్లోగా సమావేశం నిర్వహించి కొత్త పాలక మండలిని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 'అమ్మ' సంఘానికి మోహన్‌లాల్ అధ్యక్షుడిగా ఉండగా.. నటులు జగదీశ్, జయన్ చేర్తలా, బాబురాజ్, కళాభవన్ షాజన్, సూరజ్ వెంజారమూడు, టొవినో థామస్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల జస్టిస్ హేమ కమిటీ షాకింగ్ నివేదిక అనంతరం పలువురు నటీమణులు సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దర్శకుడు రంజిత్, నటులు సిద్ధిఖీ, బాబురాజ్, జయసూర్య, ముకేశ్, సూరజ్ వెంజారమూడు సహా పలువురిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఇటీవల అమ్మ జనరల్ సెక్రటరీగా ఉన్న సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేశారు. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లైంగిక వేధింపులకు రౌడీలను వినియోగించినట్టు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అతడు అరెస్టయ్యాడు. ఈ నేపథ్యంలోనే మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల తమ నివేదికను సమర్పించింది.

## ఆధ్యాత్మిక వెల్లివిరియాలి

రూ. 3 వేలు బృతి ప్రకటించారు. నాయీ బ్రాహ్మణకులకు కనీస వేతనం రూ. 25 వేలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. ఇక సీజీఎఫ్ కింద, శ్రీవాణి ట్రస్ట్ నిధుల ద్వారా జరిగే పనుల్లో ప్రారంభం కాని పనులు నిలిపివేయాలని ఆదేశించారు. దేవాలయ ఆస్తుల పరిరక్షణకు కమిటీలను ఏర్పాటు చేయాలని, పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. అలాగే, సింహాచలం పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు.

## జగన్ విదేశీ పర్యటనకు
# సీబీఐ కోర్టు అనుమతి

ఇచ్చింది. సెప్టెంబర్ 3వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు యూకేలో ఉన్న కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యేందుకు సీబీఐ కోర్టులో జగన్ 15 రోజుల క్రితం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు మంగళవారం సాయంత్రం షరతులతో కూడిన అనుమతి ఇచ్చింది. యూకే వెళ్లే ముందు పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబరు, మెయిల్ వివరాలు కోర్టుకు, సీబీఐకి ఇవ్వాలని ఆదేశించింది. అదేవిధంగా ఐదేళ్ల కాలపరిమితితో కొత్త పాస్‌పోర్టు జారీకి అనుమతి ఇచ్చింది.

## నేడు కేబినేట్ సమావేశం

పేపర్‌లెస్‌తో జరుగనుండడం విశేషం. గతంలో సమావేశానికి వచ్చే మంత్రులకు నోట్ అందజేసి నిర్వహించేవారు. దానికి భిన్నంగా రేపు జరుగనున్న సమావేశంలో అజెండా మొదలుకుని నోట్స్ వరకు ఈ–ట్యాబ్(÷ుజీశిబ)లు మంత్రులకు అందజేయనున్నారు. ఇప్పటికే ట్యాబ్‌ల వాడకంపై సచివాలయ అధికారులు మంత్రులకు, వ్యక్తిగత కార్యదర్శులకు శిక్షణ ఇచ్చింది. 2014–19 వరకు టీడీపీ హయాంలోనూ ఈ కేబినెట్ ద్వారా సమావేశాలను నిర్వహించిన విషయం తెలిసిందే. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిన మూలాన పడేసి సమావేశాలను నిర్వహించింది.

## కర్నూలులోనూ హైడ్రా తరహా
# చర్యలు చేపట్టాలి

కుమ్మక్కై రియల్ ఎస్టేట్ మోసగాల్లు రికార్డులు తారుమారు చేసి వేల కోట్లు సంపాదించారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... చివరికు దేవుని మాన్యం భూములు, వక్స్ బోర్డు భూములను కూడా కబ్జా చేశారన్నారు. వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణా రెడ్డి శిష్యుడు బత్తుల మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూ కబ్జాలపై విచారణ మొదలైందన్నారు. కర్నూలు జగన్నాథ గట్టుపై 79 ఎకరాలు కొట్టేసిన పొలాలను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించారని తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి జరిగే రెవిన్యూ సదస్సుల్లో బాధితులు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తవ్వేకొద్ది వైసీపీ భూ కబ్జా నిర్వాకాలు బయటికొస్తున్నాయన్నారు. దీపారాధన జరగాలని మన పూర్వీకులు దేవాలయాలకు భూములు ఇచ్చారని.. వాటిని కూడా రియల్ మోసగాళ్లు రికార్డులు తారుమారు చేసి కొట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లూరులోని ఈశ్వర ఆంజనేయ స్వామి ఆలయం భూములు కబ్జా చేసి వెంచర్ల కోసం రోడ్లు వేశారన్నారు. పసుపుల శివారులోని గంగమ్మ గుడి భూములను సైతం కొట్టేశారని మండిపడ్డారు. వెంకటేశ్వర స్వామికి ఏడు కొండలు ఎందుకు రెండు చాలని వైఎస్ రాజశేఖరరెడ్డి జీవోలు ఇచ్చారని.... దాన్ని తాను తీవ్రంగా ఖండించానన్నారు. దేవుని జోలికి వెళ్లి వైఎస్ రాజశేఖరరెడ్డి దుర్మరణం పాలయ్యారని తెలిపారు. వైఎస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఏ దేవుడు క్షమించడం లేదన్నారు. భూ బకాసురులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జోహరాపురంలో వీరభద్ర స్వామి ఆలయానికి భక్తులు ఇచ్చిన 20 ఎకరాలను కబ్జా చేశారని... ఇందులో ప్రైవేటు డాక్టర్లు కూడా ఉన్నారన్నారు. కబ్జాకు గురైన భూములు తిరిగి దేవాలయాలకు చెందే వరకూ పోరాటం చేస్తానన్నారు. జోహరాపురంలో విలువైన భూములను కమ్యూనిస్టు పార్టీలు జెండాలు పాతారని తెలిపారు. హంద్రీనది బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టారన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పని తీరు బాగుందని.. రాయలసీమ నాయకులు కూడా హైదరాబాద్‌లో చెరువులు కబ్జా చేశారని తెలిపారు. కర్నూలులోని హంద్రీనదిలో అక్రమ నిర్మాణాలు పడగొట్టాలన్నారు. కర్నూలులో కబ్జాల కాలేజ్ నడుస్తోంది.. కాలేజ్ ఛైర్మన్ వైయస్ జగన్. ప్రిన్సిపాల్ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిలాంటి వారని అంటూ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్
## రుషికొండ భవనాలపై సిఎం చంద్రబాబు దృష్టి
## విశాఖలో డంపింగ్ యార్డును పరిశీలించిన నారాయణ

**విశాఖపట్టణం, ఆగస్ట్27 (క్విక్ టుడే న్యూస్)::** వైకాపా ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమయ్యాయని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ విమర్శించారు. విశాఖపట్నంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎ÷-లాంట్‌ను సందర్శించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని.. అందరితో చర్చించి ఆయన నిర్ణయం తీసుకుంటా రన్నారు. ఇతర దేశాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో దుర్వాసన లేదు. అదే విధానంపై అధ్యయనం చేసి ఇక్కడా అమలు చేస్తాం. వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. గత ఐదేళ్లలో ఒక్క మంత్రి కూడా ఈ ఎ÷-లాంట్‌కు రాలేదు. 2023లో రూ.450 కోట్ల నిధులు వస్తే వాటినీ పక్కదారి పట్టించారు. సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ఆ డబ్బు మున్సిపల్ శాఖకు ఇచ్చారు. వచ్చే నెల నాటికి టీడీఆర్ కుంభకోణాలపై స్పష్టత వస్తుంది. సెప్టెంబర్ 13న మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. గతంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేశారు. అక్రమ నిర్మాణాలను వదులుకోవాలని పిలుపునిస్తున్నా. నిర్మాణాలు వదులుకోకపోతే మేమే స్వాధీనం చేసుకుంటాం. ఆక్రమించి నిర్మించిన భవనాల్లో కొన్నింటిని ఇప్పటికే కూలగొట్టాం అని నారాయణ తెలిపారు. విశాఖలో పార్కును ఆక్రమించి నిర్మాణాలు చేశారని గంటా శ్రీనివాసరావు అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే హైడ్రా తరహా చర్యలు మొదలు పెట్టాల్సి ఉంటుందన్నారు.

## హాస్టల్లో ఇంటర్ విద్యార్థి తేజ అనుమానాస్పద మృతి
### విచారణకు ఆదేశించిన బీసీ సంక్షేమం శాఖ మంత్రి సవిత

**అనంతపురం, ఆగస్ట్27 (క్విక్ టుడే న్యూస్):** నగరంలోని బీసీ హాస్టల్లో ఇంటర్ విద్యార్థి తేజ అనుమానాస్పద మృతిపై బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత విచారణకు ఆదేశించారు. ఉరి వేసుకున్నట్లు హాస్టల్ అధికారులు, సిబ్బంది చెప్పడం.. యువకుడి మెడపై ఎలాంటి గాయాలు లేకపోవడంపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి సవిత ఘటనపై పూర్తి విచారణ చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామానికి చెందిన లింగమయ్య కుమారుడు తేజ అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్‌లో వసతిగృహంలో ఉంటున్నాడు. అయితే ఏం జరిగిందో ఏమో కానీ సోమవారం సాయంత్రం హాస్టల్ బాత్‌రూమ్‌లో కడ్డీకి ఉరివేసుకున్నాడు. తేజ చాలా మంచివాడని, ఎవరితోనూ గట్టిగా మాట్లాడేవాడు కాదని తోటి విద్యార్థులు చెప్తున్నారు. వారం నుంచి అతడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు వారు చెప్పారు. విద్యార్థి ఆత్మహత్య గల కారణాలు తెలియడం లేదని హాస్టల్ వా÷-డ్గ÷న్, బీసీ సంక్షేమశాఖ అధికారులు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తండ్రి లింగమయ్య స్వగ్రామం నుంచి హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి చేరుకున్నాడు. బెడ్‌పై పడి ఉన్న కుమారుడి మృతదేహాన్ని చూసి ఆయన బోరున విలపించాడు.

## ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్'
# భద్రత అవార్డులు

## 11 మంది రైల్వే ఉద్యోగులకు ప్రదానం
### దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ అందచేత
### జోన్‌లో రైలు కార్యకలాపాల భద్రతనిర్వహణపై సమీక్ష

**హైదరాబాద్, ఆగస్ట్ 27 (క్విక్ టుడే న్యూస్):** దక్షిణ మధ్య రైల్వేలోని వివిధ డివిజన్ లలోని సిబ్బంది తమ విధి నిర్వహణలో చురుకుదనం, అంకితభావాన్ని ప్రదర్శించినందుకుగాను 11మంది ఉద్యోగులకు 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులను సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలో మంగళవారం అందచేశారు. భద్రతా సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వీటిని అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, ఆరు డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్‌లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 11మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు అసురక్షిత పరిస్థితులను నివారించడానికి సకాలంలో చర్యలు చేపట్టినందుకు : సికింద్రాబాద్ డివిజన్ –02 ,హైదరాబాద్ డివిజన్ –01, విజయవాడ డివిజన్ –03, గుంతకల్లు డివిజన్ –04 మరియు గుంటూరు డివిజన్ –01 'ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్' భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, టెక్నీషియన్లు, పాయింట్స్ మ్యాన్, మరియు ట్రాక్ మెయింటెయినర్లు మొదలైన వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలవిధుల నిర్వహణలో వారి చిత్తశుద్ధి మరియు నిబద్ధతకు అభినందించారు. ఈ అవార్డులు భద్రతా విధానాలను అనుసరించడంలో ఇతర ఉద్యోగులను ప్రేరేపిస్తాయని, అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కుడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ÷-రీ అరుణ్ కుమార్ జైన్ జోన్ లోని రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. జోన్



వ్యాప్తంగా చేపడుతున్న వివిధ సేఫ్టీ డ్రైవ్‌ల స్థితిగతులపై ఆయన సమీక్షించి, ఏదేని సూక్ష్మ లోపాలుంటే వీలైనంత త్వరగా సరిదిద్దాలని అధికారులకు సూచించారు. సూపర్‌వైజర్లు , లోకో పైలట్‌లు మరియు అసిస్టెంట్ లోకో పైలట్‌లతో క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ సెషన్‌లను నిర్వహించాలని మరియు ఎటువంటి షార్ట్ కట్ పద్ధతులను అవలంబించకూడదని, ఖచ్చితంగా అన్ని సమయాల్లో భద్రతా విధానాలకు అనుగుణంగా ఉండేలా క్షేత్రస్థాయి సిబ్బందికీ ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. రువాత, ఆర్.ఎల్.డి.ఎ (రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ) అధికారులు దక్షిణ మధ్య రైల్వేకి సంబంధించి తాము అమలు చేస్తున్న వివిధ రైలు అభివృద్ధి ప్రాజెక్టుల స్థితిగతులపై వివరణాత్మక ప్రదర్శనను అందించారు. విజయవాడమరియు గుంటూరుడివిజన్‌ల డివిజనల్ రైల్వే మేనేజర్‌లు తమ జోన్‌లు చేపట్టిన ఆవిష్కరణలు/పనితీరుపై జనరల్ మేనేజర్ కు వివరించారు. వారి పనితీరుపట్టల జనరల్ మేనేజర్ డివిజన్లను అభినందించారు మరియు అదే కృషిని మునుముందు కొనసాగించాలని సూచించారు

## భారత్ బయోటెక్
## ఓరల్ కలరా వ్యాక్సిన్ విడుదల

**హైదరాబాద్,ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** ఓరల్ కలరా వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ మార్కెట్‌లోకి విడుదల చేసింది. 'హిల్ కాల్' పేరుతో ఈ వ్యాక్సిన్‌ను తీసుకొచ్చినట్లు వెల్లడించింది. 2023 మార్చి నుంచి ప్రపంచవ్యాప్తంగా 8,24,479 మందికి కలరా సోకగా.. 5,900 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 31 దేశాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో వ్యాక్సిన్ కొరతను దృష్టిలో ఉంచుకొని ఓరల్ వ్యాక్సిన్‌ను భారత్ బయోటెక్ మార్కెట్‌లోకి తీసుకొచ్చింది.

### పాతకారు తుక్కుగా ఇస్తే..
## కొత్తకారులో డిస్కౌంట్
### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆఫర్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 27:** కొత్త కారు కొనే వారికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. పాత వాహనాల్ని తుక్కు కింద సమర్పించి వాలిడ్ డిపాజిట్ సర్టిఫికెట్ చూపిస్తే కొత్త కారు కొనుగోలుపై డిస్కౌంట్ ఆఫర్ ను కల్పించింది. కమర్షియల్ లేదా ప్యాసెంజర్ వాహనాల తయారీ కంపెనీలు కొత్త వాహనాల కొనుగోలుపై డిస్కౌంట్ కల్పించేందుకు అంగీకరించిందని ఈ మేరకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. స్క్రాప్ కంపెనీలు ఈ డిస్కౌంట్ కు ఒకే చెప్పాయన్నారు. అంటే పాత వాహనం స్క్రాప్ కు ఇచ్చినట్టు సర్టిఫికెట్ చూపిస్తే కొత్తగా కొనుగోలు చేసే వాహనాలపై డిస్కౌంట్ పొందవచ్చు. తమ పాత వాహనాలను స్క్రాప్ చేసి కొత్త వెహికల్ కొనుగోలు చేసే వారికి దాదాపు 1.5 శాతం నుంచి 3.5 శాతం డిస్కౌంట్ ఇచ్చే అవకాశం ఉంది. ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (సియామ్) సీఈవోలతో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అంతేగాకుండా ఆటో రంగానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. దేశంలో 1000 వాహనాల స్క్రాపింగ్ కేంద్రాలు.. 400 ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ సెంటర్లు అవసరమని నితిన్ గడ్కరీ 2023లో చెప్పిన సంగతి తెలిసిందే..

## అక్రమ నిర్మాణాల్లో ఎవరున్నా వదలం
### కూల్చివేతలు తప్పవన్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే ఎవరినీ వదిలిపెట్టమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. హైడ్రాలో మెంబర్స్ గా మంత్రులు ఉన్నారు.. అయినా సరే వారివి అక్రమనిర్మాణాలు అని తేలితే కూల్చేస్తామని హెచ్చరించారు. ఒవైసీకి చెందిన ఫాతిమా కాలేజీ, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి కాలేజీ ల పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇప్పటికే విచారణ ప్రారంభించామని అన్నారు. చెరువుల్లో నిర్మాణాలు చేసుకునేందుకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను గుర్తించాం.. వారిని త్వరలోనే జైలుకు పంపుతామన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించబోతున్నామన్నారు. హైడ్రా ఎవరికీ నోటీసులు ఇవ్వరు.. అక్రమంగా కట్టుకున్నారు అని విచారణలో తేలితే వెంటనే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

## 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం
### రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బీజేపీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 27:** రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21వరకు నామినేషన్లు స్వీకరించగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరోవైపు, తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తుతం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌లో నాలుగు, మరో నాలుగు నామినేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండగా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్యసభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరియాణా), మమతా మోహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామేశ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్‌నీత్ సింగ్ బిట్టూ (భాజపా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీపీ–మహారాష్ట్ర–), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్యప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్– తెలంగాణ) ఉన్నారు.

## బీజేపీలో చేరుతున్నా!
### జార్ఖండ్ మాజీ సీఎం చంపయ్ సోరెన్ వెల్లడి

**రాంచీ, ఆగస్టు 27:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ సొంత పార్టీ పెడుతారా.. లేదంటే బీజేపీలో చేరుతారా..? అనే సందిగ్దానికి తెరపడింది. తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 30న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జార్ఖండ్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి, అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ ముందుగానే ప్రకటించారు. చంపాయ్ సోరెన్ ఇప్పుడు స్వయంగా ధ్రువీకరించారు. ఈ నెల 18న నేను ఢిల్లీకి వచ్చినప్పుడే నా స్థానం ఏమిటో స్పష్టం చేశాను. వాస్తవానికి ముందుగా నేను రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావించాను. కానీ ప్రజలలో నాకున్న మద్దతు చూసి నిర్ణయం మార్చుకున్నా. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నా' అని చంపాయ్ సోరెన్ చెప్పారు. ఈ నెల 30న మీరు బీజేపీలో చేరతారని వార్తలు వినిపిస్తున్నాయి, వాస్తవమేనా అన్న మీడియా ప్రశ్నకు చంపాయ్ సోరెన్ అవునని సమాధానం ఇచ్చారు. కాగా, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భూకుంభకోణం కేసులో అరెస్ట్ కావడంతో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్‌ను సీఎంగా నియమించారు. అయితే గత నెలలో ఆ కేసులో హేమంత్ సోరెన్‌కు బెయిల్ లభించడంతో జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం చంపాయ్ సోరెన్‌తో రాజీనామా చేయించి సీఎం పదవి చేపట్టారు. దాంతో తన నుంచి అవమానకరంగా సీఎం పదవి లాక్కున్నారని చంపాయ్ సోరెన్ మనస్తాపం చెందారు. ఈ నేపథ్యంలో తదనంతర పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# కాళేశ్వరం అవినీతిపై కొనసాగుతున్న విచారణ

### రాఫ్ట్ కింద పలు సమస్యల వల్లనే కుంగుబాటు
### పొంతనలేని సమాధానాలపై కమిషన్ ఆగ్రహం



**హైదరాబాద్,ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జస్టిస్ పీసీ చంద్రఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగు బాటుకు కారణం రాఫ్ట్ కింద పలు సమస్యల వల్ల జరిగింది అన్నట్లు మిషన్ ముందు ఇంజనీర్లు చెప్పారు. సిఖెండ్ ÷ల్స్, అలాట్మెంట్ డివియేషన్ వల్ల సమస్య వచ్చింది అన్నట్లు ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డిజైన్ల అప్రూవల్ తర్వాత అన్నారం గ్యారేజీ మోడిఫికేషన్ జరిగిందని కమిషన్ ముందు ఇంజనీర్ ఒప్పుకున్నారు. అయితే రామగుండం ఈసీ లేఖపై మాత్రం కమిషన్ ముందు ఇంజనీర్ దయాకర్ రెడ్డి స్పష్టత లేని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. హై పవర్ కమిటీలో సీడీఓ అధికారులు సభ్యులుగా ఉన్నారు అని ఇంజనీర్లు ఒప్పుకున్నారు. డిజైన్లు తయారు చేసే ముందు సైట్ విజిట్ ఖచ్చితంగా చేయన క్కర్లేదు అని కమిషన్ ముందు వారు చెప్పారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్‌కు అధికారులు చెప్పారు. అయితే మేడిగడ్డ లొకేషన్ మారలేదని తాజా మాజీ ఇంజనీర్లు.. కమిషన్ ముందు స్పష్టం చేశారు. సీడీఓ – ఎల్అండ్‌టీ వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ÷నైల్ అప్రూవల్‌కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు వెల్లడించారు. ఇలా పొంతనలేని సమాధానాలపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంజనీర్లపై జస్టిస్ పీసీ చంద్ర ఘోష్ కమిషన్ సీరియస్ అయ్యింది. పొంతనలేని సమాధానాలు చెప్పడంపై ఇంజనీర్ల తీరును తప్పుబట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఓపెన్ కోర్టులో భాగంగా మంగళవారం విచారణకు ఐదుగురు తాజా, మాజీ అఆక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు హాజరయ్యారు. విచారణలో భాగంగా అప్రూవల్ పొందిన తర్వాత బ్యారేజీల డిజైన్లలో మార్పులు చేర్పులు ఏమైనా జరిగాయా అని కమిషన్ ప్రశ్నించింది. డిజైన్లు అప్రూవల్ చేసే ముందు ఆ తర్వాత అన్ని నిబంధనలు పాటించారా అని ప్రశ్నించారు పీసీ ఘోష్. హై పవర్ కమిటీ నిబంధనలు క్రైటీరియా ఫాలో అయ్యారా లేదా అని ఇంజనీర్లను ప్రశ్నించారు. డిజైన్స్ అప్రూవల్ అయిన తర్వాత లొకేషన్ లలో ఏమైనా మార్పులు చేర్పులు చేశారని ప్రశ్నించారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్ కు చెప్పారు అధికారులు. మేడిగడ్డ లొకేషన్ మారలేదని కమిషన్ ముందు స్పష్టం చేశారు తాజా మాజీ ఇంజనీర్లు. సిడిఓ – ఎల్ అండ్ టి వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ఫైనల్ అప్రూవల్ కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు తెలిపారు. అయితే కమిషన్ అడిగే ప్రశ్నలకే ఎదురు ప్రశ్నలు వేయడంతో పాటు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు మాజీ ఇంజనీర్లు. దీంతో కమిషన్ ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మధ్యాహ్నం వరకు ఇద్దరి ఇంజనీర్ల విచారణ ముగిసింది. కాసేపట్లో మరో ముగ్గురు ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది. మరోవైపు మాజీ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ వి ప్రకాష్ బీఆర్‌కే భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రఘు, వేధిర్ శ్రీరామ్ సీడబ్ల్యూసీ అంశాలను వక్రీకరించారని తెలిపారు. తాను కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం సాధ్యం కాదు అని వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. తుమ్మడిహెట్టిపై కాగ్ ఆక్షేపాలను కమిషన్‌కు తెలియజేసినట్లు చెప్పారు. అఫిడవిట్ పరిశీలన తరువాత మళ్ళీ పిలుస్తామని కమిషన్ అన్నదన్నారు. నిజమైన దోషులకు శిక్ష పడాలి అనేదే తమ ఉద్దేశమని వి.ప్రకాష్ పేర్కొన్నారు.

### ప్రశాంతంగా గణేశ్
# ఉత్సవాలు నిర్వహించుకోవాలి

### మట్టి విగ్రహాలనే వినియోగించాలి
### సన్నాహక సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** గణేశ్ ఉత్సవాల నిర్వహణ విషయంలో అందరి సహకారంతో ముందుకెళ్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రజలు సంయమనంతో ఉత్సవాలు నిర్వహించు కోవాలన్నారు. గణేశ్ ఉత్సవాలకు హైదరాబాద్ అతిపెద్ద వేదికగా ఉంటోందని అన్నారు. అన్నిశాఖల అధికారులతో గణెళిష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో గణేశ్ నిమజ్జనం చాలా ముఖ్యమైంది. కుల మతాలకు అతీతంగా గణేశ్ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది జరగకుండా అన్ని శాఖల అధికారులను ఆదేశించాం. భక్తులకు, మండపం నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మట్టి విగ్రహాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అందరికీ వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. హుస్సేన్ సాగర్ విషయంలో సుప్రీంకోర్టు చేసిన ఆదేశాల అమలుకు ప్రజలందరి సహకారం అవసరం అని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల గౌరవాన్ని పెంచే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన ఉత్సవాలను ప్రజల సహకారంతో ఏ విధంగా పూర్తి చేసుకున్నామో, అదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ, మెట్రో సౌకర్యాలు మరింత పెంచుతామని, నిమజ్జనం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తున్నామని వివరించారు.

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్
### ఘనంగా స్వాగతించిన ఆలయ అధికారులు

**యాదగిరిగుట్ట, ఆగస్టు 27(క్విక్ టుడే న్యూస్):** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం యాదాద్రి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో 25 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన రచయితలు, కళాకారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించిన అనంతరం సరస్సును సందర్శించనున్నారు. అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి పూజలు చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపురంలోని లక్నవరం సరస్సు వద్దకు చేరుకొని హరిత రిసార్ట్‌లో ఇతర అధికారులతో కలిసి రాత్రి బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లక్నవరం నుంచి హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం 2.20 గంటలకు ఆలేరు మండలంలోని కొలనుపాక జైన దేవాలయాన్ని, సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో రచయితలు, కళాకారులు, ప్రముఖులు, రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారు.

### హత్యాచార ఘటనలో
## అట్టుడికి కోల్‌కతా

### అట్టుడికిన 'నబన్నా అభియాన్' మార్చ్
### నిరసనకారులపై పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగం
### నేడు బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు



**కోల్‌కతా, ఆగస్టు 27:** ఇటీవల కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ దారుణం పట్ల బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ వరకు చేపట్టిన 'నబన్నా అభియాన్' మార్చ్‌లో పాల్గొన్న వారిపై పోలీసుల వ్యవహారశైలిపై భాజపా మండిపడింది. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన నిరసనకారులపై లాఠీఛార్జి, టియర్‌గ్యాస్, జలఫిరంగులను ప్రయోగించడానికి నిరసనగా బుధవారం బెంగాల్‌లో 12గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. బెంగాల్‌ను కుదిపేస్తున్న 'ఛాత్ర సమాజ్'.. వైద్యురాలి హత్యాచార ఘటన వేళ తెరపైకి హత్యాచారానికి గురైన డాక్టర్ సోదరికి న్యాయం జరగాలన్న ప్రజల డిమాండ్‌ను ఈ నిరంకుశ ప్రభుత్వం చెవికి వినబడేలా చేసేందుకు 12గంటల బంద్‌కు పిలుపునిచ్చినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులుగా.. మహిళలకు సురక్షితమైన వాతావరణం కోరుకొనే, శాంతిని ప్రేమించే ప్రజలపై మమతా బెనర్జీ పోలీసులతో దాడి చేయించడమేంటని ప్రశ్నించారు.

## అన్న క్యాంటీన్లపై వైసీపీ దుష్ప్రచారం
### సోషల్ మీడియా ప్రచారంపై మండిపడ్డ మంత్రి లోకేశ్

అమరావతి, ఆగస్ట్ 27(క్విక్ టుడే న్యూస్): తణుకు అన్న క్యాంటీన్‌లో ప్లేట్ల అంశంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. చేతులు కడిగే సింక్‌లో తినే ప్లేట్లు పడేసింది వైసీపీ మూకలే అని అన్నారు. విషప్రచారం చేసేందుకే సైకో బ్యాచ్ ఈ పనిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతులు కడిగే స్థలంలో వైసీపీ మూకలు అన్నం ప్లేట్లు వేసి వీడియో తీశారన్నారు. సింక్‌లో ఉన్న ప్లేట్లు తీస్తుంటే.. వాటిపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. శుభ్రం చేయని ప్లేట్లను వాడుతున్నారంటూ విమర్శిస్తున్నారని మండిపడ్డారు. అన్న క్యాంటీన్లపై సైకో జగన్ విషం చిమ్మటం కొనసాగిస్తూనే ఉన్నారంటూ లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. తణుకు అన్న క్యాంటీన్లో మురికి నీటితో ప్లేట్లను శుభ్రం చేస్తున్నారంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. మురికి నీటితోనే శుభ్రం చేసి.. అందులోనే భోజనాన్ని వడ్డిస్తున్నారంటూ ఓ వ్యక్తి చెబుతున్నట్లుగా వీడియోలో ఉంది. దీంతో వైసీపీ శ్రేణులు ఆ వీడియోను వైరల్ చేయడంతో పాటు ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి. అయితే వైసీపీ మూకలే ఇలాంటి విష ప్రచారాలు చేస్తోందని మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. చేతులు కడిగే సింక్‌లో తినే ప్లేట్లు వేసింది వైసీపీ శ్రేణులే అని మంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తణుకు అన్నక్యాంటీన్ వీడియో గురించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌లో శుభ్రత విషయంపై హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు, అధికారుల అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయితే అన్న క్యాంటీన్‌లో అపరిశుభ్రతకు తావు లేదని.. మురికి నీటిలో ప్లేట్లు శుభ్రం చేస్తున్నారన్న వార్త అవాస్తమవి వారు స్పష్టం చేశారు. ఎక్కువ మంది రావడంతో డస్ట్‌బిన్‌కు బదులుగా చేతులు కడిగే సింగ్ వద్ద ప్లేట్లు పెట్టారని అధికారులు తెలిపారు. ఆ వీడియో అంత అబద్ధమని హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు, అధికారులు తేల్చిచెప్పారు. కాగా... పేదవాడికి తక్కువ ధరకే అన్నం పెట్టాలనే ఉద్దేశంలో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను శ్రీకారం చుట్టింది. టీడీపీ హాయంలో సాఫీగా అన్న క్యాంటీన్లు.. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక అన్నీ మూతపడ్డాయి. కొన్నింటిని సచివాలయాలుగాను, కొన్నింటిని ఇతర శాఖల కార్యాలయాలుగా మార్చి వేశారు. తిరిగి మరోసారి భారీ విజయంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారు.